క్లుప్తంగా

రక్తదాన శిబిరం

కావలి: రక్తదానం ప్రాణదానంతో సమానమని కావలి రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకు కన్వీనర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ కాటా శ్రీనివాసులురెడ్డి జన్మదినం సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాటా శ్రీనివాసులురెడ్డి రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకులో కాంపోనెంట్ బ్లాక్ ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): సింగనపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన వసుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ జిల్లా పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లికి చెందిన పసుపులేటి వెంకటమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో వీటిని అందజేశారు. హెచ్‌ఎం రామసుబ్బయ్య, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, ఎంవీబీ కుమారి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఈటే మాధవి పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకు విద్యార్థుల ఎంపిక

బిట్రగుంట: బోగోలు మండలం పాతబిట్రగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు పదోతరగతి విద్యార్థులు ట్రిపుల్ ఐటీకు ఎంపికయ్యారు.గత విద్యాసంవత్సరంలో పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పీ హేమంత్‌కుమార్, ఏ మన్మోహన్ శరత్‌చంద్ర నూజివీడు, షేక్ నస్రీన్, ఏ ప్రణతి ఇడుపులపాయ, కే రుచిత ఒంగోలు ట్రిపుల్ ఐటీకు ఎంపికయ్యారు.

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి చాట్ల చరణ్ శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం అనంతలక్ష్మి శనివారం తెలిపారు. చరణ్‌ను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

పార్టీకి వ్యతిరేకంగా నడుచుకుంటే చర్యలు

బిట్రగుంట: బోగోలు మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి వ్యతిరేకం పనిచేసే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు మద్దిబోయిన వీరరఘు శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ అయిన, వ్యతిరేకంగా పనిచేసే వ్యక్తుల మాటలు, ప్రలోభాలు నమ్మి వారు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.

బీఎల్వోలతో సమావేశం

సంగం: మండల తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలతో తహసీల్దార్ అశోక్, డీటీ ప్రవీణ్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి ఇంటింటి సర్వే చేపట్టి ఓటరు జాబితాలోని తప్పొప్పులను సవరించాలని ఆదేశించారు. 18 ఏళ్లు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని సూచించారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు

కావలి: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ప్రజా రవాణాధికారి పీ వెంకట శేషయ్య సూచించారు. శనివారం కావలి డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యారేజ్, ట్రాఫిక్ సెక్షన్, సరుకుల రవాణా విభాగాలను పరిశీలించి సూచనలు చేశారు. గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఇంధన పొదుపు సాధించిన డ్రైవర్లకు నగదు బహుమతులు అందజేశారు. డీఎం రాపూరు శ్రీనివాసులు, ఏడీఎం(ట్రాఫిక్) కేవీఆర్ బాబు, అసిస్టెంట్ ఇంజినీర్ (మెకానికల్) షేక్ ఖాదర్‌మొహిద్దీన్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తు మధ్యన జగనన్న సురక్ష

వరికుంటపాడు: కాంచెర్వులో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం పోలీసు బందోబస్తు మధ్య జరిగింది. షెడ్యూల్ ప్రకారం రామాలయం సమీపంలో కార్యక్రమం నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేయగా, ఓ వర్గం వారు గ్రామ సచివాలయం వద్ద ఏర్పాట్లు చేశారు. రామాలయం వద్ద జరిగిన సభకే అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై విజయశ్రీనివాస్ తన సిబ్బందితో గ్రామానికి చేరుకున్నారు. సచివాలయానికి పనిమీద వెళ్లిన డీడీఓ జిలానీ, కార్యదర్శి మౌలాలిని కొందరు గదిలో ఉంచి తలుపులు వేయగా, పోలీసులు, అధికారులు వారిని విడిపించి సభ వద్దకు తీసుకెళ్లారు. అనంతరం సభను ప్రారంభించి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కాంచెర్వు, ఎస్‌బీ కాలనీ సర్పంచ్‌లు మండలపు మల్లీశ్వరి, బందారు రమణమ్మ, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ ఎం తిరుపతినాయుడు, వైస్ ఎంపీపీ సీహెచ్ మధు, టీసీపల్లి ఎంపీటీసీ పి.లక్ష్మమ్మ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దాసరి యర్రా ఓబయ్య, బూత్‌కన్వీనర్ మాగంటి సిద్దయ్య పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమాన్ని గువ్వాడి వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు బాయ్‌కాట్ చేశారు. కాంచెర్వులో 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహణపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వైస్ ఎంపీపీ, గువ్వాడి ఎంపీటీసీ దేవనబోయిన మధు, సచివాలయ కన్వీనర్లు గుంటుపల్లి నాగభూషణం, బోగినేని శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు. అధికారులు తమకు ముందుగా 'జగనన్న సురక్ష' కార్యక్రమం సచివాలయం వద్ద జరుగుతుందని సమాచారం అందించారని, ఆ మేరకు గువ్వాడి వలంటీర్లు, పలువురు ప్రజలు అక్కడికి వచ్చారని తెలిపారు. ఇస్కపల్లి, గువ్వాడి సర్పంచ్‌లు నాగినేని నరసమ్మ, శేషం నాగభూషణం, గువ్వాడి వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ముంగిటకే ప్రభుత్వ సేవలు


ఆత్మకూరులో లబ్ధిదారులకు సర్టిఫికెట్ల పంపిణీ


కావలి: సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ శీనానాయక్


అల్లూరులో..


సంగం మండలం వంగల్లులో..


జలదంకి: అన్నవరంలో..


సీతారామపురంలో..


దుత్తలూరు మండల కొత్తపేటలో..


ఆత్మకూరురూరల్: కరటంపాడులో..


ఉదయగిరిలో..


ఏఎస్‌పేట మండలం గుంపర్లపాడులో..


మర్రిపాడు మండలం చిన్నమాచనూరులో..


చేజర్ల మండలం పాతపాడులో..

కావలి: ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను ఇంటి ముంగిటే అందజేస్తోందని కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్ అన్నారు. పట్టణంలోని 25,26 వార్డులకు సంబంధించి 20వ వార్డు సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆర్డీఓ మాట్లాడారు. జగనన్న సురక్షలో భాగంగా సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఉచితంగా 11 రకాల సర్టిఫికెట్లను అందజేస్తున్నామని వివరించారు. సంక్షేమ పథకాలు, సర్టిఫికెట్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 1902కు కాల్ చేయవచ్చని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, వేమిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, నెల్లూరు సీతారావమ్మ, వేమిరెడ్డి ప్రసూన, కనపర్తి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు: పురిణి సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో డీఎల్‌డీఓ కనకదుర్గాభవాని, ఎంపీపీ శశిరేఖ పాల్గొన్నారు. వివిధ సేవలకు నమోదు చేసుకున్న లబ్ధిదారులకు 1500 సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. సర్పంచ్ మైనంపాటి స్వాతి, ఉపసర్పంచ్ తాండ్ర శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, తాండ్ర మల్లికార్జున, ఉస్మాన్, బీద రమేష్, నిమ్మల భాస్కర్, సుధ, మునిరాజ్, సాబ్జాన్, కాలేషా, కరీంసాహెబ్, పవన్‌రెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలోని 7, 8, 9 వార్డుల మెప్మా సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వార్డు కౌన్సిలర్లు సయ్యద్ నౌషాద్‌బేగం, పీ రాధికారెడ్డి, కే రమాదేవి పాల్గొని లబ్ధిదారులకు 675 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించుకుంటున్న పొదుపు మహిళలకు రూ.35 వేల రుణ చెక్కులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, పార్టీ నాయకులు సయ్యద్ జమీర్, కొప్పోలు చిన్నపరెడ్డి, పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, ఆంధ్రా సుబ్బారెడ్డి, మున్సిపల్, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర పాల్గొని సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, సర్పంచ్ రేవతి, ఎంపీటీసీ సభ్యుడు ఖాసీంసా, వీఆర్వో ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి షఫీ పాల్గొన్నారు.

అనుమసముద్రంపేట: మండలంలోని గుంపర్లపాడులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ ఏవీ రమణరావు, ఎంపీడీఓలు భాస్కర్ పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సర్పంచ్ రంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సిరిగిరి వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: మండలంలోని వెలిగండ్ల సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ హుస్సేన్ పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువ చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నక్క, ఎంపీడీఓ బ్రహ్మయ్య, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ఉదయగిరి: 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా ఇంటి వద్దే అందించేందుకు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మల్లికార్జునరావు కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొన్నారు. బిట్-1 సచివాలయం పరిధిలో వివిధ సేవలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 596 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ పెదమస్తాన్, డీటీ శ్యామ్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు సుభానీ, తదితరులు పాల్గొన్నారు.

894 సర్టిఫికెట్ల పంపిణీ

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం చిన్న మాచనూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, సొసైటీ అధ్యక్షుడు సోమల మాధవరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు 894 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. తహసీల్దార్ ఆనందరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, సర్పంచ్ కటకం నరసింహారావు, ఏపిలగుంట ఎంపీటీసీ నాయుడు హజరత్‌రెడ్డి, స్థానిక నాయకుడు ఒంగోలు శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల: పాతపాడు సచివాలయంలో తహసీల్దార్ రామ్మోహన్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీపీ తూమా టి విజయభాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా, ఈఓపీఆర్డీ రామయ్య, ఏఓ శశిధర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సురేఖ, సర్పంచ్‌లు ఏ స్రవంతి, రత్నమ్మ, ఎంపీటీసీ జీ ప్రభావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిరంజీవిరెడ్డి, మస్తాన్‌రెడ్డి, కే వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

బొమ్మవరంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షలో భాగంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలతో పాటు 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. అనంతరం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఇన్‌చార్జి తహసీల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీఓ మధుసూదన్‌రావు, జేసీఎస్ కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, మధు, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ ఏ కొండారెడ్డి ఏఓ శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్ నారసింహారెడ్డి, డీ నారాయణరెడ్డి, కే పెంచలరెడ్డి, పంచాయతీ సెక్రటరీ తిరుపతయ్య పాల్గొన్నారు.

సంగం: మండలంలోని వంగల్లు సచివాలయంలో తహసీల్దార్ అశోక్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 481 సేవలకు ప్రజలు నమోదు చేసుకోగా, 426 సర్టిఫికెట్లను అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు. డీటీ ప్రవీణ్, ఈఓపీఆర్డీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

దుత్తలూరు: మండలంలోని కొత్తపేటలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సర్టిఫికెట్ల కోసం ప్రజలు మండల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దే ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ సాయిప్రసాద్, వెంగనపాళెం సర్పంచ్ తిప్పిరిబోయిన వెంగయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీహరినాయుడు, నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, నాగోతు శ్రీనివాసులు, తిరుపాలునాయుడు పాల్గొన్నారు.

సీతారామపురం: స్థానిక బిట్-1 సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ రంగసుబ్బారాయుడు పాల్గొన్నారు. 915 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంఈఓ మస్తాన్‌వలి, ఈఓపీఆర్డీ భార్గవి, ఏపీఎం సుధాకర్, సర్పంచ్ భాగ్యకుమారి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జలదంకి: మండలంలోని అన్నవరం సచివాలయం పరిధిలో తహసీల్దార్ పద్మావతి, బ్రాహ్మణక్రాక సచివాలయం పరిధిలో ఎంపీడీఓ శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. అన్నవరం సచివాలయంలో జరిగిన క్యాంపులో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యాన్ని వివరించారు. అన్నవరం సచివాలయం పరిధిలో సర్పంచ్ గుమ్మడి రమేష్, బ్రాహ్మణక్రాక సచివాలయ పరిధిలో సర్పంచ్ ఇండ్ల సుధాకర్ లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఏపీఎం శ్రీధర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు నీరజ, రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


అనంతసాగరం మండలం బొమ్మవరంలో..


కొండాపురం: మాట్లాడుతున్న తహసీల్దార్ హుస్సేన్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


కలిగిరి: క్రాకుటూరులో సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కలిగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని క్రాకుటూరు పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. తొలుత క్రాకుటూరులోని దివంగత సీఎం వైఎస్సార్, మాజీ సర్పంచ్ దేవిరెడ్డి నరసారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సచివాలయంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన కోసం 2024 ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. తొలుత స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు దేవిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. జెడ్పీటీసీ పాలూరి మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, పీఏసీఎస్ చైర్మన్లు ములకా శ్రీనివాసులురెడ్డి, దగుమాటి ఆదిశేషారెడ్డి, నోటి జనార్దన్, నోటి మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



ఆత్మకూరురూరల్(మర్రిపాడు): చుంచులూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శనివారం నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన నవ్యశ్రీ, ఆకాష్, చంద్రికకు గ్రామానికి చెందిన వేమన ఓబయ్య, జయరత్నమ్మ జ్ఞాపకార్థంగా కుమారులు శ్యామ్‌ప్రసాద్, సురేష్, కిషోర్ రూ.10వేలు, రూ.7వేలు, రూ.5వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేసి అభినందించారు. విశ్రాంత ఎంఈఓ జొన్న సత్యనారాయణ, గ్రామ పెద్దలు మురళీధర్‌రావు, వెంకటరత్నం, విజయ రాఘవ, మురళి, బాలాజీ, వినాయకరెడ్డి, రాజేంద్రకుమార్, నరసారెడ్డి, రమణయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పది విద్యార్థులకు ప్రోత్సాహకాల అందజేత

ఆత్మకూరు: తెలుగు భారతి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని జేఆర్‌పేటలోని వినాయకస్వామి ఆలయంలోని సమావేశ మందిరంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పదోతరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. పట్టణం, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బాలబాలికలకు నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు వివరించారు.

నేటి నుంచి ఉచిత కంటి వైద్యశిబిరం



అనుమసముద్రంపేట: స్థానిక సచివాలయం ఆవరణలో ఆదివారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు నిర్వహించనున్న మెగా ఉచిత కంటి వైద్యశిబిరానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకుడు, ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ గోసల రాఘవరెడ్డి తెలిపారు. శనివారం సచివాలయం వద్ద వైద్యశిబిరం ఏర్పాట్లను చెన్నైకు చెందిన శంకర నేత్రాలయం వారితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి ఓపీ కౌంటర్ ప్రారంభమవుతుందని తెలిపారు. కంటి పరీక్షల కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. శంకర నేత్రాలయం మొబైల్ యూనిట్ అడ్మిన్‌అరుల్ కుమార్ మాట్లాడుతూ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలతో పాటు కేటరాక్ట్, ఐఓఎల్ ఆపరేషన్లను మాత్రమే చేయనున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడే వారు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీ డిపోలో అంతర్గత విభేదాలు

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ఆర్టీసీ డిపో గ్యారేజీలో మెకానిక్‌ల మధ్యన నెలకొన్న అంతర్గత విభేదాలు పరాకాష్టకు చేరుకున్నాయి. వివరాలు..గ్యారేజీలో పనిచేస్తున్న కిషోర్ అనే మెకానిక్‌కు శుక్రవారం మధ్యాహ్నం తాత్కాలిక మరమ్మతుల నిమిత్తం బస్సును అప్పగించారు. ఆ బస్సు పని పూర్తికాకపోవడంతో శనివారం కూడా కొనసాగించారు. ఈ నేపథ్యంలో గ్యారేజీ ఎంసీ శ్రీనివాసులు త్వరగా పూర్తి చేయాలని కోరాడు. అనంతరం అటుగా వచ్చిన ఏఎంఎఫ్ వర్మ బస్సు మెట్ల వద్ద కిషోర్ చేపడుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. దీంతో కిషోర్ మరో మెకానిక్ విజయ్‌కుమార్ ఎలా పనిచేస్తున్నా పట్టించుకోకుండా తనపై ఒత్తిడి చేయడంతో అధికారులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశాడు. పరస్పర వాదనలు పరాకాష్టకు చేరుకున్న సమయంలో బీపీ పెరగడంతో కిషోర్ కిందపడిపోయాడు. దీంతో కిషోర్‌ను సహచర సిబ్బంది ఆర్టీసీ బస్సులో ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించి తిరిగి డిపోకు తీసుకొచ్చారు. కాగా గ్యారేజీలో నిర్వహణ లోపంతో తరచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కార్మికులు చెబుతున్నారు. ఆర్టీసీ యూనియన్లకు సంబంధించిన రాజకీయాలు వివాదాలకు కారణం అవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. డిపోలో జరుగుతున్న పరిణామాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వాపోతున్నారు. ఈ విషయమై డీఎం కరీమున్నీసా మాట్లాడుతూ ఎవరి బాధ్యతలు వారు నిర్వహించాల్సి ఉండగా, కొందరు తప్పించుకు తిరుగుతున్నారని, పనిచేయమన్నందుకు అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు.